News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :254 | ఖమ్మం | మంగళవారం, అక్టోబర్ 29, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తెలంగాణలో..11 మంది ఐపీఎస్‌ల బదిలీ




- రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి, నల్గొండకు త్రిపాఠి, యాదాద్రికి హనుమంతరావు
- మున్సిపల్ శాఖ కమిషనర్‌గా శ్రీదేవి, ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్‌గా హరీశ్
- సీసీఎల్‌ఏ ప్రాజెక్టు డైరెక్టర్‌గా మందా మకరందు నియామకం

వివరాలు 2లో..

## ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తుల ప్రమాణం



- ప్రమాణం చేయించిన హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్
- 29కి చేరిన న్యాయమూర్తుల సంఖ్య

ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా కుంచం మహేశ్వరరావు, తూట చంద్ర ధనశేఖర్, చల్లా గుణరంజన్ ప్రమాణం చేశారు. హైకోర్టులోని మొదటి కోర్టు హాలులో

వివరాలు 2లో..



# కమిషన్ చేతికి కీలక ఆధారాలు


## డీపీఆర్‌ను ఆమోదించింది కేసీఆరే..

- డీపీఆర్ ను ఆమోదించింది కేసీఆరే
- 3 బ్యారేజీల్లో నీళ్లు నింపుమన్నది ఆయనే
- నీళ్లు నింపడం వల్లే డ్యామేజీ అయ్యాయ్
- హెడ్ ఆఫ్ ది గవర్నమెంట్ చెప్పినట్టే పనిచేశామని వెల్లడి

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ విచారణ వేగంగా సాగుతోంది. ఇవాళ విశ్రాంతి ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ ముందు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక డాక్యుమెంట్లను కమిషన్ కు అందించారు. కాళేశ్వరం డీపీఆర్ ను అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదించినట్లు విచారణ సందర్భంగా నల్లా వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఫైళ్లను కమిషన్ కు హ్యాండోవర్ చేశారు.కాళేశ్వరం డిజైన్లను ఫైనల్ చేయమని కేసీఆర్ చెప్పినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మినిట్స్‌కు సంబంధించిన ఫైళ్లు, మూడు బ్యారేజీల వివరాలను కమిషన్ కు అందించారు. మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణమా? మూడు బ్యారేజీల్లో నీరు నింపాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి అప్పటి ప్రభుత్వాధినేత ఆదేశించారని వెంకటేశ్వర్లు బదులిచ్చినట్లు సమాచారం.

## సర్వేలో సమస్తం కులగణనకు రాష్ట్ర సర్కారు రెడీ


- కులం, ఉప కులం మొదలుకొని ఆస్తిపాస్తులు, అప్పుల దాకా 54 ప్రశ్నలతో క్వశ్చనీర్
- కుటుంబ సభ్యులతోపాటు పశుసంపద సమాచారం సేకరణ
- పేరు, వయసు, చదువు, ఉద్యోగం లాంటి వివరాలు అందులోనే
- ఫ్యామిలీ ఇన్‌కం, భూమి, ఇల్లు, బైకులు, కార్ల లాంటి డేటా కూడా
- వచ్చే నెల 6 నుంచి సర్వే మొదలు.. 15- నుంచి 20 రోజుల్లో పూర్తి!
- కులగణన ఫారంపై కుటుంబ యజమాని సంతకం తప్పనిసరి



కులగణనకు రాష్ట్ర ప్రభుత్వం రెడీ అయింది. వచ్చే నెల 6 నుంచి దీన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. 15 నుంచి 20 రోజుల్లో మొత్తం ప్రక్రియను పూర్తి చేయనుంది. 'సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే' పేరుతో చేపట్టే కులగణన కోసం మొత్తం 54 ప్రశ్నలతో క్వశ్చనీర్‌ను ప్రభుత్వం రూపొందించింది. దీని సాయంతోనే ఇంటింటికి వెళ్లి వివరాలను సిబ్బంది సేకరించనున్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో కుటుంబసభ్యుల

వివరాలు 2లో..

## విద్యుత్ ఛార్జీల పెంపులేదు



- రూ.1,200 కోట్ల అదనపు ఆదాయానికి డిస్కంల ప్రతిపాదనలు
- రూ.1,170 కోట్లు ఇస్తామన్న సర్కారు
- గృహాల్లో 800 యూనిట్లు దాటితేనే స్థిరఛార్జీ
- ఆ మొత్తం రూ.10 నుంచి 50కి పెంపు
- ఇళ్ల కనెక్షన్లకు కనీస ఛార్జీ రద్దు
- విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లకు స్థిరఛార్జీ సైతం..
- టారిఫ్ ఉత్తర్వులు జారీ

వివరాలు 2లో..

## ఈవీతో 'అనంత'కు రండి

- టెస్లాకు లోకేశ్ ఆహ్వానం
- స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల్లోనూ భాగస్వామ్యం కావాలని పిలుపు
- 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తే లక్ష్యమని ఉద్ఘాటన

విద్యుత్తు వాహనాలు (ఈవీలు), బ్యాటరీ ఉత్పత్తుల తయారీకి అనంతపురం జిల్లా అనువైనదని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ జిల్లాలో పెట్టుబడులు పెట్టాలని 'టెస్లా' సంస్థను కోరారు. పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న లోకేశ్.. ఆస్టిన్ నగరంలోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. సంస్థ సీఎఫ్‌ఓ వైభవ్ తనేజాతో భేటీ అయ్యారు.

వివరాలు 2లో..



## ఏపీలో శాప్ నెట్ మూసివేత

- ఈ మేరకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ
- 2018లో శాప్ నెట్‌ను ఏర్పాటు చేసిన టీడీపీ సర్కార్
- ఈ కార్యక్రమంలో భాగంగా మన టీవీ ద్వారా విద్యారంగానికి సేవలు




వివరాలు 2లో..

## కేటీఆర్.. నార్కోటిక్ టెస్టులు చేయించుకో

కేటీఆర్ పైనే పదే పదే డ్రగ్స్ ఆరోపణలు ఎందుకు వస్తున్నాయని, ఆయనకు దమ్ముంటే వెళ్లి నార్కొటిక్ పరీక్షలు చేయించుకొని రిపోర్టు బయటపెట్టాలని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. ఆయన గాంధీభవన్‌లో మీడియాతో

వివరాలు 2లో..



## ఆడబిడ్డ కన్నీరు ఆ ఇంటికి అరిష్టం

- వైఎస్ కుటుంబం ఆస్తుల కోసం తగదాలు పడటం బాధాకరం: మాజీ మంత్రి బాలినేని
- జగన్, షర్మిల మధ్య ఆస్తుల వివాదంపై స్పందించిన బాలినేని
- ఆడబిడ్డ కన్నీరు ఆ ఇంటికి అరిష్టమని వ్యాఖ్య
- సమస్య పరిష్కారం కోసం వైఎస్ విజయమ్మ ముందుకు రావాలని సూచన
- వేరే వాళ్లు దీనిలో జోక్యం చేసుకోవద్దన్న బాలినేని

వివరాలు 2లో..



## మట్టితో చేసిన దీపాలతో పర్యావరణానికి, ఆరోగ్యానికి ఎంతో మేలు



- మట్టి దీపాల వాడకంతో కులవృత్తులకు రక్షణ కలుగుతుందన్న పొన్నం
- మట్టితో చేసిన ఉత్పత్తుల వినియోగంతో కుమ్మర్లకు ఉపాధి అవకాశం అని వెల్లడి
- చేతివృత్తిదారులకు అవకాశాలు పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి

వివరాలు 2లో..



## జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే

- తల్లి, చెల్లిపై కేసులేయడంతో జగన్ పాతాళంలో పడిపోయారన్న యనమల
- చివరికి జగన్ తన సొంత తల్లి, చెల్లిని కూడా మోసం చేశారని విమర్శ
- భవిష్యత్తులో జగన్ మళ్లీ అధికారంలోకి రావడమనేది పగటి కలేనని చురక
- కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయమని జోస్యం

వివరాలు 2లో..

# విద్యుత్ ఛార్జీల పెంపులేదు

కరెంటు ఛార్జీలు పెంచాలన్న ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది. ఛార్జీల పెంపు ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో రూ.1200 కోట్ల ఆదాయం పెంచుకుంటామని పంపిణీ సంస్థ (డిస్కం)లు ప్రతిపాదించగా, అందులో రూ.1170 కోట్లు భరిస్తామని సర్కారు తెలిపింది. ఈ క్రమంలో రూ.30 కోట్ల వరకూ మాత్రమే ఛార్జీల సవరణకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) అనుమతించింది. ఛార్జీల పెంపు ప్రతిపాదనలను చాలావరకూ తిరస్కరించినట్లు ఈఆర్సీ ఛైర్మన్ శ్రీరంగారావు స్పష్టం చేశారు. ఈఆర్సీ సభ్యులు మనోహర్‌రాజు, కృష్ణయ్యలతో కలిసి ప్రస్తుత ఏడాదికి విద్యుత్ టారిఫ్ ఆర్డర్ ఉత్తర్వులను సోమవారం మండలి కార్యాలయంలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

**చేనేత, కుటీర పరిశ్రమలకు ఉపశమనం**

గృహ వినియోగంలో నెలకు 300 యూనిట్లు దాటితే స్థిరఛార్జీని ప్రస్తుతం వసూలు చేస్తున్న రూ.10 నుంచి 50కి పెంచాలని డిస్కంలు ప్రతిపాదించాయి. కానీ నెలవారీ వినియోగ పరిమితి 800 యూనిట్లు దాటితేనే స్థిరఛార్జీ రూ.10 నుంచి 50కి పెంచడానికి అనుమతి ఇచ్చాం.

చేనేత, కుటీర పరిశ్రమలకు తీసుకునే కరెంటు కనెక్షన్ కనీస లోడు సామర్థ్యాన్ని 10 నుంచి 25 హెచ్‌పీకి పెంచాం. దీనివల్ల ప్రస్తుతం 10 హెచ్‌పీ వరకూ వసూలు చేస్తున్న కనీస ఛార్జీల శ్లాబు వచ్చే నెల 1 నుంచి 25 హెచ్‌పీకి పెరుగుతుంది. అధునాతన యంత్రాలను వాడుకునే చేనేత, కాటేజ్ పరిశ్రమలకు దీనివల్ల కరెంటు ఛార్జీల భారం తగ్గుతుంది.

రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకూ కరెంటు వినియోగించుకునేవారికి 'ఆఫ్ పీక్ లోడు' కేటగిరీ కింద యూనిట్‌కు ప్రస్తుతం రూపాయి ఛార్జీ తగ్గిస్తుండగా.. వచ్చే నెల నుంచి రూపాయిన్నర తగ్గించాలని ఆదేశించాం.

కొత్తగా కొన్ని కేటగిరీల్లో పరిమితంగా పెంచిన ఛార్జీలను వచ్చే నెల 1 నుంచి 2025 మార్చి 31 వరకూ వసూలు చేసుకోవచ్చు. దీనివల్ల డిస్కంలకు అదనంగా రూ.30 కోట్ల ఆదాయం సమకూరుతుంది.

**ఇతర అంశాలు..**

ఇంటి కనెక్షన్ల (ఎల్‌టీ-1ఎ)లో ఒక నెలలో ఒక్క యూనిట్ కూడా వాడుకోకపోయినా.. కనీస ఛార్జి కింద వసూలు చేస్తున్న రూ.30ని రద్దు చేశారు.

వాణిజ్య కనెక్షన్ల (ఎల్‌టీ-2బి)లో ప్రస్తుతం నెలకు 50 యూనిట్ల లోపు వినియోగిస్తే.. స్థిరఛార్జీ కింద ఒక కిలోవాట్‌కు రూ.60 చొప్పున వసూలు చేస్తుండగా.. ఆ మొత్తాన్ని రూ.30కి తగ్గించారు. ఇదే కేటగిరీలో సింగిల్ ఫేజ్ కనెక్షన్లకు ఏమీ కరెంటు వాడుకోకపోయినా.. నెలకు వసూలు చేస్తున్న కనీస ఛార్జీని రూ.60 నుంచి రూ.50కి తగ్గించారు. త్రీఫేజ్ కనెక్షన్ అయితే కనీస ఛార్జీని రూ.200 నుంచి రూ.100కు తగ్గించారు. విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లకు స్థిరఛార్జీ కింద ప్రస్తుతం కిలోవాట్‌కు రూ.50 వసూలు చేస్తుండగా.. దాన్ని రద్దు చేశారు. స్థిరఛార్జీ అంటే ప్రతి కనెక్షన్‌కు కచ్చితంగా నెలనెలా వసూలు చేసేది. దీనిని అన్ని కేటగిరీలకు పెంచాలని డిస్కంలు ప్రతిపాదించగా చాలా వరకూ ఈఆర్సీ తిరస్కరించింది. పైన తెలిపిన వాటికి మాత్రమే పరిమితంగా పెంచడానికి అనుమతించింది.

**26 శాతం పెరిగిన రాయితీ భారం**

వ్యవసాయానికి, ఇళ్లకు 200 యూనిట్ల వరకూ ఉచితంగా, మరికొన్ని వర్గాలకు తక్కువ ఛార్జీలకు కరెంటు సరఫరాకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీల విలువ రూ.11,499 కోట్లకు చేరినట్లు ఈఆర్సీ తెలిపింది. గతేడాది ఇచ్చిన రూ.9,124.82తో పోలిస్తే ఇది 26 శాతం (రూ.2,374 కోట్లు) అధికం. ఇందులో ఇళ్ల కనెక్షన్ల రాయితీకి రూ.1699.45 కోట్లు, వ్యవసాయానికి రూ.9,800.07 కోట్లు కేటాయించారు. రాయితీ 26 శాతం పెరగడం వల్ల మొత్తం టారిఫ్ ఆదాయంలో 0.47 శాతం తగ్గుదల ఉంటుందని శ్రీరంగారావు వివరించారు. ఈ మొత్తాన్ని రాయితీగా ఇస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో ఛార్జీల పెంపునకు ఈఆర్సీ అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ట్రూ అప్ ఛార్జీల కింద డిస్కంల నుంచి రూ.969 కోట్ల వసూలుకు అనుమతించాలని జెన్‌కో వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఈఆర్సీ తిరస్కరించింది. ట్రూడౌన్ కింద జెన్‌కోనే డిస్కంలకు రూ.292 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టంచేసింది.

గ్రిడ్ సపోర్టు ఛార్జీని కిలోవాట్‌కు నెలకు రూ.19.37 చొప్పున వసూలు చేస్తామని డిస్కంలు ప్రతిపాదించగా రూ.16.32కి ఈఆర్సీ ఆమోదం తెలిపింది. సౌర, పవన విద్యుత్‌ను ఓపెన్ యాక్సెస్‌లో కొని వినియోగించేవారు ఒకరోజు ముందుగా డిస్కంలకు నోటీసు ఇస్తే వారి నుంచి ఎలాంటి స్టాండ్‌బై ఛార్జీలను వసూలు చేయకూడదని ఈఆర్సీ ఆదేశించింది. నోటీసు ఇవ్వకపోతే వారి కరెంటు ఛార్జీలో 10 శాతం అదనంగా వసూలు చేయాలని సూచించింది.

సకాలంలో టారిఫ్ పిటిషన్లు దాఖలు చేయకపోవడంపై జెన్‌కోకు రూ.396 కోట్లు, ట్రాన్స్‌కోకు రూ.119 కోట్లు, డిస్కంలకు రూ.69 కోట్లు జరిమానా విధించినట్లు శ్రీరంగారావు తెలిపారు.

# ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తుల ప్రమాణం

- మొదటి పేజీ తరువాయి

సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ వీరితో ప్రమాణం చేయించారు. కార్యక్రమ ప్రారంభంలో హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (ఆర్‌జీ) వై.లక్ష్మణరావు.. కుంచం మహేశ్వరరావు, తూట చంద్ర ధనశేఖర్, చల్లా గుణరంజన్‌లను ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీ చేసిన ఉత్తర్వులను చదివి వినిపించారు. న్యాయవాదుల కోటాలో కొత్తగా నియమితులైన న్యాయమూర్తులతో హైకోర్టు సీజే ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేశ్, విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ చల్లా కోదండరాం, జస్టిస్ ఎం.గంగారావు, న్యాయవాదులు, అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్, అదనపు ఏజీ సాంబశివప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పసల పొన్నారావు, ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం, రిజిస్ట్రార్లు, కొత్త న్యాయమూర్తుల కుటుంబసభ్యులు హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ చల్లా గుణరంజన్ వేర్వేరుగా సింగిల్ బెంచ్‌లలో కేసులను విచారించారు. జస్టిస్ జి.నరేందర్ నేతృత్వంలోని ధర్మాసనంలో జస్టిస్ తూట చంద్ర ధనశేఖర్ వ్యాజ్యాల విచారణ చేపట్టారు.

కొత్తగా బాధ్యతలు చేపట్టిన న్యాయమూర్తులను న్యాయవాదులు, బంధువులు, శ్రేయోభిలాషులు కలిసి అభినందనలు తెలిపారు.

ఏపీ హైకోర్టుకు ఆమోదిత మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 37 (28 శాశ్వత, 9 అదనపు)గా ఉంది. ప్రస్తుతం హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులు పనిచేస్తున్నారు. తాజాగా బాధ్యతలు స్వీకరించిన ముగ్గురితో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరింది.

**కొత్త న్యాయమూర్తుల నేపథ్యమిదే..**

సుశీలమ్మ, కోటేశ్వరరావు దంపతులకు జస్టిస్ కుంచం మహేశ్వరరావు తిరుపతిలో జన్మించారు. తిరుపతిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. 1998లో న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. అనంతపురం జిల్లా కోర్టులో న్యాయవాదిగా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. తర్వాత ప్రాక్టీసును హైకోర్టుకు మార్చారు. సీనియర్ న్యాయవాది వేదుల శ్రీనివాస్ వద్ద కొంతకాలం జూనియర్‌గా ప్రాక్టీసు చేశారు. తర్వాత సొంతంగా ప్రాక్టీసు ప్రారంభించారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ సంబంధ కేసులలో పట్టు సాధించారు. హైకోర్టు ప్యానల్ న్యాయవాదిగా, భారత బార్ కౌన్సిల్, ఎఫ్‌సీఐ, పలు బీమా సంస్థలకు న్యాయవాదిగా పనిచేశారు. తండ్రి కోటేశ్వరరావు అసిస్టెంట్ పోలీసు కమిషనర్‌గా సేవలందించి పదవీ విరమణ చేశారు.

**జస్టిస్ చంద్ర ధనశేఖర్**

శైలజ, చంద్రశేఖరన్ దంపతులకు జస్టిస్ చంద్ర ధనశేఖర్ జన్మించారు. తిరుపతి జిల్లా సత్యవేడు స్వస్థలం. నెల్లూరు వీఆర్ న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. 1999లో న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేయించుకున్నారు. మాజీ ఏజీ పి.వేణుగోపాల్ వద్ద జూనియర్ న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించారు. 2019లో ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. ట్యాక్స్, రెవెన్యూ, భూసేకరణ, సివిల్, క్రిమినల్ చట్టాలపై అనుభవం సాధించారు.

**జస్టిస్ చల్లా గుణరంజన్**

చంద్రమ్మ, నారాయణ దంపతులకు జస్టిస్ చల్లా గుణరంజన్ జన్మించారు. అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన వారు. తండ్రి నారాయణ న్యాయవాది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరాం.. జస్టిస్ గుణరంజన్‌కు సోదరుడి వరుస అవుతారు. 2001 మార్చి 21న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు, వివిధ ట్రైబ్యునళ్లలో రెండు దశాబ్దాలుగా న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నారు. సివిల్, క్రిమినల్ చట్టాలతోపాటు విద్యుత్ సంబంధ, పర్యావరణ, పన్నులు, కంపెనీ లా, దివాలా తదితర చట్టాలపై అపార అనుభవం గడించారు. పలు ప్రఖ్యాత సంస్థలకు న్యాయ సలహాదారుగా వ్యవహరిస్తున్నారు.

# తెలంగాణలో..11 మంది ఐఏఎస్‌ల బదిలీ

ప్రభుత్వం 11 మంది ఐఏఎస్‌లను బదిలీ చేసింది. మరో ముగ్గురు ఐఎఫ్ఎస్ ఆఫీసర్లు, ఒకరు ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్ అధికారితో పాటు ఇద్దరు రాష్ట్ర స్థాయి అధికారులను ట్రాన్స్ ఫర్ చేసింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి, నల్గొండ కలెక్టర్‌గా ఇలా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా హనుమంతరావును నియమించారు. మున్సిపల్ శాఖ కమిషనర్‌గా టీకే శ్రీదేవికి, సీసీఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్‌గా మందా మకరందుకు బాధ్యతలు అప్పగించారు.

ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్‌గా ఎస్.హరీశ్‌ను నియమించడంతో పాటు విపత్తు నిర్వహణ శాఖ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు ఇచ్చారు. టూరిజం డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గా జెడ్ కే హనుమంతును నియమించడంతో పాటు దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. రంగారెడ్డి కలెక్టర్ గా ఉన్న కె.శశాంకను స్టేట్‌ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టులకు కమిషనర్‌గా నియమించారు. ఆర్అండ్ఆర్, భూసేకరణ కమిషనర్‌గా వినయ్ కృష్ణా రెడ్డి, డెయిరీ కార్పొరేషన్ ఎండీగా కె.చంద్రశేఖర్ రెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఎస్.దిలీప్ కుమార్ నియమితులయ్యారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు ఇచ్చారు. క్రీడా శాఖ డైరెక్టర్‌గా సోని బాలాదేవీ, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఎండీగా కొర్రా లక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఎండీగా ఎన్.క్షితిజ, జీహెచ్ఎంసీ అర్బన్ ఫారెస్ట్రీ అదనపు కమిషనర్‌గా సుభద్రాదేవీ, వికారాబాద్ డీఎఫ్‌గా జి.జ్ఞానేశ్వర్ ను నియమించారు.

**15 మంది అడిషనల్ కలెక్టర్లు,47 మంది డిప్యూటీ కలెక్టర్లు ట్రాన్స్ ఫర్**

పలువురు అడిషనల్ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డీఆర్వోలను ప్రభుత్వం బదిలీ చేసింది. 15 మంది అడిషనల్ కలెక్టర్లు, 47 మంది డిప్యూటీ కలెక్టర్లు, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, నలుగురు డీఆర్వోలను ట్రాన్స్ ఫర్ చేసింది. ఈ మేరకు సీసీఎల్ఏ, రెవెన్యూ ప్రిన్సిపల్‌సెక్రటరీ నవీన్ మిట్టల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో హైదరాబాద్, యదాద్రి భువనగిరి, జగిత్యాల, మెదక్, వనపర్తి, సూర్యాపేట, ఖమ్మం, సిద్దిపేట, నారాయణపేట, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, పెద్దపల్లి, ఆసిఫాబాద్‌జిల్లా అడిషనల్ కలెక్టర్లు (రెవెన్యూ) ఉన్నారు. వరంగల్, నల్గొండ, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల డీఆర్వోలను ట్రాన్స్ ఫర్ చేశారు. పదోన్నతులు, బదిలీల కోసం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూ సంఘాలు ఇటీవల విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది. అడిషనల్, డిప్యూటీ కలెక్టర్లతో పాటు భూసేకరణ అధికారులు, సివిల్ సప్లయ్స్ శాఖల్లో పని చేస్తున్నోళ్లను కూడా బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న 10 మంది ఆర్డీవోలకు పోస్టింగ్స్ ఇచ్చారు. డిప్యూటీ కలెక్టర్లు ఎల్.రమేశ్, ఎన్.ఆనంద్ కుమార్, హన్మనాయక్‌కు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. వాళ్లను రెవెన్యూ శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు.

# సర్వేలో సమస్తం కులగణనకు రాష్ట్ర సర్కారు రెడీ

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తిగత వివరాలతో పాటు వారి కులం, ఉప కులం చదువు, చేస్తున్న ఉద్యోగం, వస్తు న్న ఆదాయం, చేసిన అప్పులు, ఉంటున్న ఇల్లు, పొలం, బైకో, కారో ఉంటే ఆ వివరా లు.. ఇట్ల ప్రతి ఫ్యామిలీకి సంబంధించిన సమగ్ర సమాచారం సేకరిస్తారు. కుటుంబ రాజకీయ ప్రస్తానం గురించీ ఆరా తీయనున్నారు. కుటుంబంలో ఎవరైనా ప్రజాప్రతినిధిగా పనిచేశారా? ఎంత కాలం చేశారు ? నామినేటెడ్ పదవులు ఏమైనా పొందారా? లాంటి వివరాలు కూడా తెలుసుకోనున్నారు. ఈ మేరకు ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ క్వశ్చనీర్ రెడీ చేసింది. సర్వేలో ఎక్కడ ఇబ్బంది రాకుండా ఎన్యుమరేటర్లపైన సూపర్‌వైజర్లను నియమించారు. ఈ క్రమంలో ఇప్పటికే జిల్లాల నుంచి వచ్చిన సూపర్‌వైజర్లకు మాస్టర్ ట్రైనింగ్ పూర్తిచే శారు. సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎంసీహెచ్‌ఆర్డీ సెంటర్ నుంచి సీఎస్ శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, కులగణనపై దిశానిర్దేశం చేశారు.

**ప్రత్యేక కోడ్**

సర్వేలో ఇంటి నంబర్లకు ప్రత్యేక కోడ్ కేటాయించి, పూర్తి సమాచారాన్ని నమోదు చేసేలా ఫారంను రెడీ చేశారు. మొదటి పేజీలో జిల్లా, మండలం, గ్రామ పంచాయతీ/ మున్సిపాలిటీ పేరు, ఆవాసం పేరు ఉంటుంది. వార్డు నెంబర్, ఇంటి నంబర్, వీధి పేరు ఉంటాయి. ఆ తర్వాత పార్ట్1లో కు టుంబ సభ్యుల సంఖ్య సేకరిస్తారు. యజ మాని, కుటుంబ సభ్యులు, యజమానితో వారికి సంబంధం, జెండర్, మతం, కులం/ సామాజిక వర్గం, ఉప కులం, కులానికి సంబంధించిన ఇతర పేర్లు, వయసు, మాతృభాష, ఆధార్ నంబర్ సేకరిస్తారు. కంటిన్యూషన్‌లో ఓటర్ ఐడీ కార్డు, దివ్యాంగులైతే అందుకు సంబంధించిన పూర్తివివరాలు, మ్యారీడ్, అన్ మ్యారిడ్, వివాహకాలం నాటికి వయసు, ఆరేండ్ల వయసులోపు వారు స్కూల్‌లో చేరారా? లేదా? ఏ స్కూల్, విద్యార్హతలు, 6%-%16 ఏండ్ల మధ్య బడి మానే స్తే ఆ సమయానికి చదివిన తరగతి, బడి మానేయటానికి కారణాలు, 17%-%40 ఏండ్లలోపు ఎవరైనా విద్యను కొనసాగించకపోవడానికి గల కారణాలు, నిరాక్షరాస్యులైతే ఆ కారణాలనూ అడిగి తీసుకుంటారు.

**కులమేంటి? వృత్తి ఏంటి?**

సర్వేలో కుటుంబాల సామాజిక, ఆర్థిక పరిస్థితిపై ప్రధానంగా ఫోకస్ చేయనున్నారు. కులం, ఉప కులం వివరాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వర్గాలకు చెందినవారైతే కుల ధ్రువీకరణ పత్రం పొందారా? లేదా? సంచార తెగకు చెందినవారా? పాక్షిక సంచార తెగకు చెందిన వారా? రిజర్వేషన్ పొందుతున్నారా? ఆయా కుటుంబాలకు రిజర్వేషన్ల వల్ల వచ్చిన విద్య, ఉద్యోగ ప్రయోజనాలేంటి? ఒకవేళ రాజకీయ నేపథ్యం ఉంటే ఆ వివరాలు రికార్డు చేస్తారు. దీంతో పాటు కుటుంబ సభ్యుల ఉద్యోగ, ఉపాధి వివరాలు, సంప్రదాయ కులవృత్తులు ఆదాయ వివరాలు అడిగి తెలుసుకుంటారు. కూలి/ కులవృత్తి/ ఉద్యోగం/వ్యవసాయం/ వ్యాపారంలో ఏది చేస్తున్నారు.. వాటి ద్వారా వచ్చే ఆదాయం ఎంత? ఒకవేళ కులవృత్తిని కొనసాగిస్తుంటే వచ్చే ఆదాయం ఎలా ఉంది? ఏమైనా వ్యాధులబారినపడ్డారా? అనే ప్రశ్నలకు సమాధానం రాబడుతారు. వార్షికాదాయం, ఒకవేళ ఆదాయపు పన్ను కడ్తే ఆ వివరాలు, బ్యాంకు ఖాతా ఉందా? లేదా? లాంటి వివరాలనూ నమోదు చేస్తారు.

**ఎంత భూమి ఉంది ? ఎట్లొచ్చింది ?**

ఇక పార్ట్ 2లో కుటుంబానికి ఎన్ని ఎకరాల భూమి ఉంది? ఎలా వచ్చిందనే వివరాలు నమోదు చేయనున్నారు. దీని ప్రకారం కుటుంబంలో ఎవరెవరి పేర ఎంత భూమి ఉంది? అందులో తరి, మెట్ట ఎంత అనే వివరాలు నమోదుచేస్తారు. ధరణి పాస్‌బుక్ ఉందా? ఉంటే పాస్‌బుక్ నంబర్, భూమిరకం వివరాలు, తర్వాత ఆ భూమి వారసత్వమా? సొంతంగా కొన్న దా? బహుమతిగా వచ్చిందా? అసైన్డ్ భూమా? అట వీ హక్కుల ద్వారా పొందినదా? అనే వివరాలు, అలాగే భూమికి ప్రధాన నీటి వనరు, ఎన్ని పంటలు పండుతాయి, రుణాలు తీసుకున్నారా? ఏ అవసరం నిమిత్తం తీసుకున్నారు? ఎక్కడి నుంచి తీసుకున్నారు? వ్యవసాయ అనుబంధంగా ఏదైనా పనిచేస్తున్నారా? అనేవన్నీ నమోదు చేస్తారు. కుటుంబానికి చెందిన పశుసంపద వివరాలను కూడా సేకరిస్తారు. ఆవులు, బర్రెలు, గొర్రెలు, మేకలు, కోళ్లు, బాతులు, పందులు ఇతరత్రా పెంపుడు జంతువుల లెక్కలు కూడా తీసుకుంటారు. వాటినుంచి వచ్చే ఆదాయం, ప్రభుత్వం సహకారంపై ఆరా తీస్తారు. కుటుంబ ఆస్తులకు సం బంధించి ఇంట్లో అందరి స్థిర, చరాస్తుల మొత్తం వివరా లు, వాహనాలు, ప్రభుత్వం నుంచి పొందిన ప్రయోజనాలు, ఇంటిరకం, మరుగుదొడ్డి, వంట కోసం ఉపయోగించే ఇంధనం, తాగునీటి విద్యుత్ సదుపాయం వంటి వివరాలను సమగ్రంగా సేకరిస్తారు.

## ఏపీలో శాప్ నెట్ మూసివేత

: ఏపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. సొసైటీ ఫర్ ఏపీ నెట్‌వర్క్ (శాప్ నెట్)ను మూసివేసిం ది. ఈ మేరకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబంధించిన ఆస్తులు, సిబ్బంది, అప్పులను ఉన్నత విద్యా మండలికి బదలాయించింది. కాగా, 2018లో శాప్ నెట్‌ను అప్పటి టీడీపీ సర్కార్ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా మన టీవీ ద్వారా విద్యారంగానికి సేవలు అందించింది. ఇప్పుడు ఈ విభాగాన్ని మూసివేసి, నేరుగా విద్యామండలి నుంచే సమర్థవంతంగా సేవలందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

## జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే

తల్లి, చెల్లిపై కేసులేయడంతో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాతాళంలోకి పడిపోయారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు విమర్శించారు. ఆయన చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అని ఎద్దేవా చేశారు. చివరికి జగన్ తన సొంత తల్లి, చెల్లిని కూడా మోసం చేశారని దుయ్యబట్టారు. ఇది ఆస్తుల వివాదం కాదని, రాజకీయ ఆత్మహత్యేనని యనమల పేర్కొన్నారు. షర్మిలకు రూ.200 కోట్లు ఇచ్చానని జగన్ చెప్పినా... ఐటీ, ఈడీలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అసలు ఆయనకు ఈ రూ.200 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. ఈ సందర్భంగా జగన్‌పై యనమల కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక ఆర్థిక నేరస్థుడు పదకొండేళ్లుగా బెయిల్‌పై ఉండటమేంటని ప్రశ్నించారు. భవిష్యత్తులో జగన్ మళ్లీ అధికారంలోకి రావడం అనేది పగటి కలేనని చురకలంటించారు. పాత కేసులకు తోడు కొత్త కేసులు ఆయనపై సిద్ధంగా ఉన్నాయని, ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయమని అన్నారు.

## కేటీఆర్.. నార్కోటిక్ టెస్టులు చేయించుకో

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడు తూ.. ప్రతి వారం కేటీఆర్ బామ్మర్ది రేవ్ పార్టీ పెడుతున్నారనే సమాచారం పోలీసులకు ఉందన్నారు. హవాయి చెప్పులతో తిరిగిన వాళ్లకు ఇప్పుడు హవాయి జహాజ్‌లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కేటీఆర్ ఆస్తులపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హైడ్రా కూల్చివేతల సమయంలో కేటీఆర్.. జన్వాడ ఫాంహౌస్ తో తనకు సంబంధం లేదన్నారని, తన దోస్త్ ఫాంహౌస్ అని కూడా చెప్పారని గుర్తు చేశారు. కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే వస్తాయని చెప్పారు. పీటీ కేసులో రేవంత్ రెడ్డిని అరెస్టు జైలుకు పంపి జైలుకు పంపారని గుర్తు చేశారు. జైల్లో హత్యకు కుట్ర చేశారని ఆరోపించారు. అలాంటి రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు సీఎంను చేశారని అన్నారు. విచారణలన్నీ సీఎం క్యాంప్ ఆఫీసులోనే జరిగాయని, కేసీఆర్ ఏమైనా జడ్జీయా..? అని ప్రశ్నించారు. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం లీటర్ లిక్కర్, ఆరు బీర్లు మాత్రమే ఉండాలని, అంతకన్నా ఎక్కువ లిక్కర్‌తో దావత్ చేసుకోవాల్సి వస్తే ఆబ్కారీ అధికారుల పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందని షబ్బీర్ అలీ చెప్పారు.

## మట్టితో చేసిన దీపాలతో పర్యావరణానికి, ఆరోగ్యానికి ఎంతో మేలు

మట్టితో చేసిన ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దీపావళి పండగను పురస్కరించుకొని మట్టి దీపాలు మాత్రమే వినియోగించాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. మట్టితో తయారు చేసిన వస్తువులకు ప్రధాన్యం ఇవ్వాలని బలహీన వర్గాల శాఖ మంత్రిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మట్టి చాయ్ కప్పులు, మట్టితో చేసిన వాటర్ బాటిల్స్ వాడుతూ చేతివృత్తిదారుల కు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు దోహదపడా లని మంత్రి కోరారు.

## ఈవీతో 'అనంత'కు రండి

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను వివరించారు. 'ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 2029 నాటికి రాష్ట్రంలో 72 గిగావాట్ల పునరుత్పాదన ఇంధన ఉత్పత్తి లక్ష్యం. ఆ గమ్యాన్ని చేరుకోవడానికి టెస్లా వంటి అగ్రశ్రేణి కంపెనీల సహకారం అవసరం. రాష్ట్రవ్యాప్తంగా సౌరశక్తి నిల్వలు, స్మార్ట్‌సిటీలు, గ్రామీణ విద్యుదీకరణకు సౌరఫలకలను అమర్చడంలో భాగస్వామ్యానికి ఆహ్వానిస్తున్నాం. గ్రీన్‌ఎనర్జీ ఆశయాలకు అనుగుణంగా పునరుత్పాదక ఇంధనంపై దృష్టి సారిస్తే సహకరిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్ అభివృద్ధి, సూపర్ ఛార్జింగ్ టెక్నాలజీ అమలులో భాగస్వామ్యమవండి' అని కోరారు. స్థిరమైన ఇంధన పరిష్కారాలపై దృష్టి సారించిన టెస్లా.. ఏపీలో టెక్నాలజీ పార్కులను ఏర్పాటుచేయాలని మంత్రి లోకేశ్ కోరారు. ఈ సందర్భంగా టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజా మాట్లాడుతూ.. 'ఎలక్ట్రిక్ వాహనాలు, క్లీన్‌ఎనర్జీ సొల్యూషన్స్, బ్యాటరీ స్టోరేజీల్లో తమ సంస్థ గ్లోబల్ లీడర్‌గా ఉంది. ఇంటినుంచి గ్రిడ్ వరకు బ్యాటరీ స్టోరేజీ పరికరాలు, సోలార్ ప్యానల్స్, డ్రైవింగ్ ఇన్నోవేషన్, పవర్‌వాల్ వంటి ఉత్పత్తుల ద్వారా ఇంధన రంగంలో స్థిరమైన వృద్ధి సాధిస్తున్నాం' అని వివరించారు. అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఏపీ అనుకూలం: డాలస్‌లో 'పెరోట్ గ్రూప్ అండ్ హిల్‌వుడ్ డెవలప్‌మెంట్' ఛైర్మన్ రాస్‌పెరోట్ జూనియర్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. పీపీపీ ప్రాజెక్టుల్లో అమెరికాలో పెరోట్ అగ్రగామి. సుమారు 27వేల ఎకరాల మాస్టర్‌ప్లాన్ కమ్యూనిటీ అలయన్స్ టెక్సాస్‌ను అభివృద్ధి చేయడంలో రాస్‌పెరోట్ గుర్తింపు పొందారు. రియల్‌ఎస్టేట్, లాజిస్టిక్స్, ఏవియేషన్ రంగాల్లో వారు రూపొందించిన వెంచర్లు అమెరికాలో బిలియన్ డాలర్ల మేర ఆర్థిక వ్యవస్థపై ప్రభావాన్ని చూపాయి. తన ప్రాజెక్టులతో అధునాతన సాంకేతికతలు, అంతరిక్ష ఆవిష్కరణలతో కొత్త పంథా సృష్టించారు. ఈ నేపథ్యంలో ఏవియేషన్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆయనను లోకేశ్ ఆహ్వానించారు. 'అలయెన్స్ టెక్సాస్ తరహాలో పారిశ్రామిక, లాజిస్టిక్ పార్కుల్ని అభివృద్ధి చేయడానికి ఏపీలోని తీరప్రాంతం అనువైనది. విశాఖలో ఏవియేషన్ వర్సిటీ ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. మా ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ ఏర్పాటుకు భాగస్వామ్యం వహించండి. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులు, పెద్ద పట్టణాల అభివృద్ధిలో సహకరించండి..' అని కోరారు. ఏపీలో పోర్టులు, హైవేలు, పట్టణాభివృద్ధి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పీపీపీ ప్రాతిపదికన భాగస్వామ్యం వహించే అవకాశాలను పరిశీలించాలని పెరోట్ జూనియర్‌ను మంత్రి లోకేశ్ కోరారు.

## ఆడబిడ్డ కన్నీరు ఆ ఇంటికి అరిష్టం

మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహ న్‌రెడ్డి, ఆయన సోదరి, ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల మధ్య ఆస్తుల వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో మాజీ మంత్రి, జనసేన నేత బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తాజాగా స్పందించారు. వైఎస్ కుటుంబం ఆస్తుల కోసం తగదాలు పడటం బాధాకరమని అన్నారు. ఆడబిడ్డ కన్నీరు ఆ ఇంటికి అరిష్టమని పేర్కొన్నా రు. ఈ సమస్య పరిష్కారం కోసం వైఎస్ విజయమ్మ ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. వేరే వాళ్లు దీనిలో జోక్యం చేసుకోవద్దని బాలినేని కోరారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబా బుపై విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. తాను ఏ పార్టీలో ఉన్నా వైఎస్ కుటుంబం బాగుండాలని కోరుకుంటానని చెప్పారు. ఆస్తులు సంపాదించుకుని పార్టీ మారినట్టు తనపై కొందరు వైసీపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని బాలినేని మండిపడ్డారు. వైసీపీలో ఉన్నప్పుడు తన ఆస్తులు పోగొట్టుకున్నాను తప్పితే, సంపాదించుకోలే దని తన కుమారుడి సాక్షిగా చెప్పారు. తన తండ్రి, కోడలి ఆస్తి అమ్మి తాను చేసిన అప్పులను తీర్చినట్టు తెలిపారు. ఈ విషయం జగన్‌కు కూడా తెలుసని పేర్కొన్నారు. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసినప్పుడు ఎన్నికలకు ముందే పార్టీలోకి తీసుకుందామనుకున్నట్టు చెప్పారని గుర్తు చేశారు. కానీ జగన్‌కు బంధువు కావడంతో అడగలేకపోయానని పవన్ తనతో చెప్పినట్లు బాలినేని తెలిపారు. ఆయన హుందాగా మాట్లాడటం తనకు నచ్చిందన్నారు. ఇక మంత్రి పదవి వదులుకుని జగన్ వెంట నడిస్తే.. ఆ పార్టీలో తనకు ఏం జరిగిందో ప్రజలకు తెలుసునని బాలినేని పేర్కొన్నారు.

# ఘనంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇగ్బాల్ హుస్సేన్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సిబ్బందికి పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేశారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,

రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వదిలి వేసి విదేశీ పర్యటనలో మంత్రులు..

- తెలంగాణలో కక్షపూరితమైన పరిపాలన సాగుతుంది.
- కచ్చితంగా తెలంగాణలో 100% ఉప ఎన్నిక వస్తుంది..
- కుటుంబ సభ్యులు దావత్ చేసుకుంటే రేవు పార్టీగా చిత్రీకరించడం హాస్యాస్పదం.
- బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల గొంతు నొక్కితే అంత అంతకు ముందుకు పోతాం.
- పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28, భద్రాచలం పట్టణంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో బారాస జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణలో కక్షపూరితమైన వాతావరణం కొనసాగుతుందని రాష్ట్రంలో ప్రజా పాలన గాలికి వదిలేసి విదేశీ టూర్ ద్వారా ప్రజల సొమ్మును ఆగం చేస్తున్నారని కచ్చితంగా తెలంగాణలో 100% ఉప ఎన్నిక వస్తుందని ప్రజలు ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు..

అమలు గాని హామీలతో ఆరు గ్యారెంటీల తో ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కాలం వెలదీస్తున్న తప్ప హామీలు అమలు కావడం లేదని అన్నారు.. రాష్ట్రంలో ఏ వర్గం అయినా ప్రశాంతంగా ఉందా అని ప్రశ్నించారు విద్యార్థులకు ఉద్యోగస్తులు ఆఖరికి పోలీస్ ఉద్యోగస్తులు కూడా రోడ్లు ఎక్కి ధర్నాలు చేస్తున్నారంటే ప్రజా పాలన ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.. భవిష్యత్తు టిఆర్ఎస్ దేనిని కార్యకర్తలు ఎవర ఆధార్ పడకుండా ముందుకు సాగాలని పాలక ప్రభుత్వాలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల గొంతు నొక్కాలని ప్రయత్నిస్తే అంతకంతకు ముందుకు పోతామని రేగ కాంతారావు స్పష్టం చేశారు..

ఈ సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ మాజీ నాయకులు మానే రామకృష్ణ. చర్ల మండల పార్టీ అధ్యక్షులు సోయం రాజారావు, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, ఆకోజు సునీల్ కుమార్, కణితిరాముడు, కోలరాజు, రేసు లక్ష్మి, రామ్ రెడ్డి, గుంజ ఏడుకొండలు, కాపుల సూరిబాబు, భక్తుల నరసింహులు, అయినాల రామకృష్ణ, అంబటికర్ర కృష్ణ, చిట్టి మల్ల అనిల్, కుమార్, కొలిపాక శివ, రాఘవ, ప్రకాష్, పూజల లక్ష్మి, సీతామహాలక్ష్మి, ప్రియాంక, నాగరాజు, రాణి, కీసర యువరాజు,గుంజ బాబు. తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యుడు జెబీ శౌరినీ పరామర్శించిన వనమా రాఘవ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,గుండెకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు జేబీ శౌరినీ పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని వాకబ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్. వనమా రాఘవ వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ అంబుల వేణు, కాంట్రాక్టర్ కోటేశ్వర్ రావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల నాగబాబు, వార్డు నెంబర్ ఖలీల్, మద్దెల సుధీర్, బొమ్మిడి రమాకాంత్, పల్లపు సాగర్, బొందుగుల శ్రీధర్, జానీ,కుమార్, గడ్డం వెంకటేశ్వర్లు, గోవిందు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న 4 డి ఏ. బిల్లులు వెంటనే చెల్లించాలి

- తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ డిమాండ్.



అక్టోబర్ 28 (సి కె న్యూస్) చేగుంట: చేగుంట మండల్ తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణలో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కేంద్రాల వద్ద ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డిఏలు, ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యాచరణలో భాగంగా చేగుంట మండల తాసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పణ చేయనైనది. అలాగే %ూ=జ% కమిటీ రిపోర్ట్ తెప్పించుకుని అమలు చేయాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన సిపిఎస్ ను రద్దు చేయాలని, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు, స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు కేటాయించాలని, %ూఖీ%, సరెండర్, మెడికల్, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు, ఈ కుబేర్ లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులందరికీ మినిమం పే అమలు చేయాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి,తపస్ జిల్లా బాధ్యులు దేశపతి కృష్ణమూర్తి, ప్రభాకర్,సుమతి, యాదగిరి, సిద్ధి రాములు,రాజేశ్వర్,రఘుపతి, మండల బాధ్యులు,సరస్వతి,వసంత, శారద, ఉమామహేశ్వరి, ఉమాదేవి, విజయలత, రమ, రమాదేవి,వసంత, రజనీదాస్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు మండల నాయకులు రత్నం రమాకాంత్ ఆధ్వర్యంలో పేదల పెన్నిధి, పేద ప్రజల ఆశాజ్యోతి, మన ప్రియతమ నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేశారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య ఆశీస్సులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకున్నారు.

ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. అనంతరం దివ్యంగుల కు అన్నదానం నిర్వహించారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పేద ప్రజలకు అండగా నిలవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు బొంబోతుల రాజీవ్, కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, చింతాడి చిట్టిబాబు, రత్నం రజనీకాంత్, చేగొండి శ్రీనివాస్, ఓగ్గె రమణ, కాపుల శ్రీను, గురిజాల గోపి, జమిర్ యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, గాడి రాజేష్, ఆకుల రామకృష్ణ, రౌతుల శ్రీరామ్, సాయి నాయక్, సాయి తేజ, ప్రభాకర్, మహిళలు జాస్తి గంగాభారతి, పిట్టల లక్ష్మీకాంతం, మదారి , సాయి కుమారి, వరలక్ష్మి , వర కుమారి, మైధిలి బి, రసూల్ బి, తదితరులు పాల్గొన్నారు...

# మారుమూల గ్రామాలకు కొత్తగూడెం ఆర్టీసీ డిపో బస్సు సౌకర్యం

- రామకిష్టాపురం, బోడు గ్రామానికి ప్రారంభమైన ఆర్టీసీ బస్సు.
- హర్షం వ్యక్తం చేస్తున్నా ఆ ప్రాంత ప్రజలు



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 28,ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలోని మారుమూల గ్రామాలకు కొత్తగూడెం ఆర్టీసీ డిపో బస్సు సౌకర్యం ఏర్పాటు చేసింది. మండలంలోని బోడు గ్రామం మీదుగా ఇల్లందు మండలం రామకిష్టాపురం వరకు బస్సు సౌకర్యాన్ని కొత్తగూడెం డిపో మేనేజర్ మలగం దేవేందర్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఉదయం కొత్తగూడెంలో 7.15 గంటలకు బయలుదేరి, బోడు మీదుగా రామకిష్టాపురంకు ఉదయం 8 .30 గంటలకు చేరుకుంటుంది. అక్కడి నుంచి నేరుగా కొత్తగూడెం చేరుకుంటుందని మేనేజర్ తెలిపారు. సాయంత్రం 4.10 గంటలకు బయలుదేరి 5.25 గంటలకు చేరుకుంటుందని తెలిపారు.

ప్రయాణికుల రద్దీ పరిస్థితిని బట్టి మరిన్ని ట్రిప్పులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని మేనేజర్ తెలిపారు. గతంలో బోడు గ్రామానికి బస్సులు తిరిగేవని, తమ టార్గెట్ రాక పోవడంతో నిలిపివేశామన్నారు. ఆర్టీసీని ఆదరిస్తే ప్రయాణీకులకు సౌకర్యంగా బస్సులు నడిపిస్తామన్నారు. బోడు ప్రాంతానికి ఆర్టీసీ బస్సు ప్రారంభించడం పట్ల ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో సిబ్బంది పోరండ్ల రామనరసయ్య, బోడు గ్రామస్తులు సతీష్, శ్రీను, సురేష్, నరసింహారావు, సాంబయ్య, సుధీర్, శేఖర్, శివ, నారాయణ, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, సంపత్, కొండారెడ్డి, రామచంద్రం, శ్రీను, వెంకటరాములు, ఎట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.



– మాజీ ఎంపీ సీతారామ నాయక్.


సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వం నమోదు మరియు ఇతర విషయాలకు సంబంధించిన ప్రెస్- మీట్ మధ్యాహ్నం సోమవారం స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా నివాసం వద్ద నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీ సీతారామ నాయక్ మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ కార్యక్రమం నవంబరు 5 వరకు నిర్వహించ బడుతుందని, అప్పటిలోపు విజయవంతంగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయవలసిన బాధ్యత బీజేపీ కార్యకర్తలమైన మన అందరిపైన ఉంది అని, అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు త్వరలో ఎయిర్ పోర్ట్ రానున్నదని తెలిపారు.

జిల్లా సభ్యత్వం ఇన్చార్జీ శ్రీ వర్దన్ రెడ్డి, మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భద్రాచలం ఏజెన్సీ ఏరియా అయినా కానీ, ఫోన్ సిగ్నల్స్ సరిగ్గా లేకపోయినా కానీ దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని అభినందించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ ఇన్ చార్జీ రాజేష్, భద్రాచలం సభ్యత్వం ఇన్చార్జి కుంజా ధర్మ, సీనియర్ నాయకులు త్రిపాటి జనార్ధన్, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు, మండల ప్రధాన కార్యదర్శులు ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్ పాల్గొన్నారు.

# సిద్ధులు మాస్టర్ ని పరామర్శించిన సిపిఐఎం బృందం.......!



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,అనారోగ్యంతో బాధపడుతున్న తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తిప్పన సిద్ధులు మాస్టర్ ని సోమవారం సిపిఐఎం భద్రాచలం బృందం ఆయన నివాస గృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు భద్రాచలం ఏజెన్సీలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన సిద్ధులు మాస్టారు ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని అన్నారు. సిద్ధులు మాస్టారు పదవీ విరమణ పొందిన అనంతరం కూడా ఓపక్క విద్యారంగానికి పరోక్షంగా సేవలు అందిస్తూనే ప్రజాసేవ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని గుర్తు చేశారు. ప్రమాదవశాత్తు పడి విశ్రాంతి తీసుకుంటున్న సిద్ధులు మాస్టర్ వీలైన త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని సిద్ధులు మాస్టారు యొక్క అనుభవాలు నేటితరం యువతకి విద్యార్థులకు తెలియజేస్తూ వారిని సక్రమార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని మచ్చ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న డి ఏ పిఆర్ సీ లను ప్రభుత్వం చెల్లించాలి

తపస్ నర్సింగ్ ఉపాధ్యాయుల సంఘం తాసిల్దార్ కి వినతిపత్రం



చేగుంట సీ కే న్యూస్ తపస్ నార్సింగి ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై స్థానిక తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా తపస్ మండల అధ్యక్షులు తీగుళ్ల స్వామి మాట్లాడుతూ పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను, డి ఎ లను విడుదల చేయాలని, 317 బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని ఎన్నికల మేనిపెస్టో లో తెల్పిన విదంగా పాత పెన్షన్ పునరుద్ధరించాలని గవర్నమెంట్ ని డిమాండ్ చేసారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు సంతోష్, రమేష్, వెంకటేశం, భాస్కర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిననీ పురస్కరించుకొని భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ఆదేశానుసారం మండల కాంగ్రెస్ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ నేతృత్వంలో స్థానిక కారుణ్య అనాధ బాల బాలికల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముందుగా పిల్లలందరి కేరింతల నడుమ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆశ్రమ నిర్వాహకులు బర్త్డే కేకును కట్ చేసి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం కాంగ్రెస్ నాయకులందరూ కలిసి పిల్లలందరి కోసం సిద్ధం చేసి ఉంచిన భోజనాలను వడ్డించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల మనిషి,ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు మన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన స్ఫూర్తితో వారి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు ఆశ్రమంలో ఉన్న పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టామని, ముందు ముందు కూడా ఇంకా ఎన్నోఆ కార్యక్రమాలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన అభిమానులు సిద్ధంగా ఉన్నారని, భద్రాచల సీతారామచంద్ర స్వామి వారి దివ్య ఆశీస్సులు శ్రీనివాసరెడ్డికి వారి కుటుంబానికి తోడు ఉండి ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాం అనీవారు మాట్లాడారు.

ఈ అన్నదాన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, భద్రాచలం హొటల్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఆర్ జి సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్,భూక్యా నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపు కునేలా చర్యలు చేపట్టాలి.

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్ .**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,** జిల్లా ప్రజలు సురక్షిత, ఆనందమయ దీపావళి జరుపుకునే లాగా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి జిల్లా అధికారులతో దీపావళి టపాసుల షాపులు ఏర్పాట్లు, చేపట్టాల్సిన చర్యలు మరియు జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31 న జరుపుకునే దీపావళి పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ మరియు పంచాయతీ తదితర శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. కొత్తగూడెం ప్రకాశం మైదానంలో టపాసుల దుకాణాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. బాణాసంచా దుకాణాలు ఏర్పాటు కు అనుమతుల మంజూరు లో నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్ఓసి, మున్సిపల్ మరియు గ్రామపంచాయతీ ల అనుమతులు కచ్చితంగా ఉండాలన్నారు.ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఒక్కరూ బాణాసంచా దుకాణాలు నిర్వహించ కూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే దుకాణాలను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టాళ్లలోనే టపాసులు కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ బహిరంగంగా బాణాసంచా దుకాణాలు నిర్వహిస్తే విక్రయదారుడు పై కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. షాపులు పేలుడు రహిత అయి ఉండాలన్నారు. షాపుకు షాపుకు కనీసం మూడు మీటర్ల దూరం పాటించాలన్నారు. ఎదురెదురుగా షాపులు ఏర్పాటు ఉండరాదు అన్నారు. నిషేధిత టపాసులు అమ్మకుండా నిగా పెట్టాలన్నారు. నిబంధనల మేరకు షాపులు ఏర్పాటు చేస్తున్నారా లేదా అని రెవెన్యూ అధికారులు తనిఖీ చేయాలన్నారు. దుకాణాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో వాహనాల పార్కింగ్ కు తగు చర్యలు చేపట్టాలన్నారు. మైదానంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు ముందస్తు జాగ్రత్తల లో భాగంగా ఇసుక,వాటర్ ట్యాంకులు, ఫైరింజన్లు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ శాఖ వారు షాపులో నిర్వహిస్తున్న వారికి తాత్కాలిక మీటర్లు అందజేయాలని, ఏ విధంగా అతుకుల వైర్లు మరియు లూస్ కనెక్షన్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్య శాఖ వారు హెల్త్ సూపర్వైజర్స్, ఏఎన్ఎంలతో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, డ్రెస్సింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలని దీపావళి పండుగ రోజు స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చంద్రశేఖర్, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు మధు, దామోదర్, , కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి కుమార్ , మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షాపింగ్ మాల్స్ వద్ద పనిచేసే వర్కర్లకు పని వేళలు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలి.

**లేబర్ ఇన స్పెక్టర్ బి. నాగరాజుకి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,**మణుగూరు ప్రాంతంలో వివిధ షాపింగ్ మాల్స్ వాణిజ్య వ్యాపారులు కారా?నాల లో పనిచేస్తున్న వర్కర్లకు పనివేళ లో వారాంతపు సెలవు జీవో ప్రకారం కనీస వేతనం చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని కోరుతూ సోమవారం నాడు మణుగూరు కార్మిక శాఖ అధికారి బి నాగరాజుకి ఆయన కార్యాలయం లో వినతిపత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు పట్టణంలో వివిధ షాపింగ్ మాల్స్ వాణిజ్య మరియు వ్యాపారుల వద్ద షో రూమ్ లలో పనిచేసే వర్కర్లకు కార్మిక చట్టాల నిబంధనల ప్రకారం పని వేళలు అమలు కావడం లేదనీ రోజుకి 10 లేదా 12 గంటలు ఆ పైచిలుకు పని చేయించుకోవడమే కాకుండా ఆదివారం మరియు రాష్ట్ర , జాతీయ సెలవు దినాలలో కూడా వీరితో పని చేయించు కుంటున్నారని మహిళల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదని దయచేసి పట్టణంలో షాపులలో షోరూం లలో, వాహన మరమ్మత్తుల షెడ్ల లో పనిచేస్తున్న అందరికీ పని వేళలు అమలు చేయించాలని అలాగే నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు.భీమ పథకాలు కూడా వర్తింప చేయాలని ఆ వినతి పత్రంలో కోరినట్లు కర్నే బాబురావు తెలిపారు.

# కొత్తగూడెం ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,**సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో విజిలెన్స్ వారోత్సవాలను సోమవారం నుంచి నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది.

ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, సంస్థలో పారదర్శకత, జవాబు దారీతనం మరియు సత్ప్రవర్తన పెంపొందించుట అనే లక్ష్యంతో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా మన సింగరేణి సంస్థలు అక్టోబర్ 28 నుంచి నవంబర్ 02 వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిఎం తెలియజేశారు. అలాగే సింగరేణి ఉద్యోగులందరూ నీతి నిజాయితీ మరియు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు సింగరేణిలో ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన పనులను ఖచ్చితమైన నిబద్ధతతో ఎటువంటి లాలూచీ పడకుండా, అవినీతికి పాల్పడకుండా పనిచేయాలని అన్నారు. అలాగే ఆఫీసులలో పని చేయువారు వారి వద్దకు వచ్చిన ఫైళ్లను ఆలస్యం చేయకుండా త్వరితగతి చేయాలని అదే చేస్తూ కొత్తగూడెం ఏరియాని అవినీతి రహిత ఏరియాగా తీర్చిదిద్దాలని అందుకు అందరూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి సంస్థకు ఉత్పత్తి, లాభాలు, భద్రత, సంక్షేమం తో పాటు సంస్థలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శికంగా అవినీతి రహితముగా విధులు నిర్వహించడం అత్యంత ముఖ్యమైన అంశమని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. “సమగ్రత సంస్కృతి – దేశ పురోభివృద్ధి” అనునది ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నినాదం అని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, శాఖాధిపతులు మరియు అధికారులు ఎస్ సదానందం, టి. సత్యనారాయణ, బి.మాధవ్, మదన్మోహన్, ఎం శ్రావణ్ కుమార్ మరియు జిఎం కార్యాలయ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సింగరేణి కై పాటుపడాలి.

- ఇంచార్జ్ జనరల్ మేనేజర్ టి లక్ష్మీపతి గౌడ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,**సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సూచన మేరకు భారత రత్న సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విజలెన్స్ వారోత్సవాలను మన ప్రియతమా చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ నాయక్, ఆదేశాను సారం సింగరేణి వ్యాప్తంగా విజలెన్స్ అవగాహన వారోత్సవాలను “సమగ్ర సంస్కృతి దేశ పురోభివృద్ధి” అనే నినాదంతో ది.16.08.2024 నుండి 15.11.2024 వరకు 3 నెలల పాటు అన్నీ ఏరియాలలో నిర్వహించ బడుతున్నాయి. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల లో భాగంగా సోమవారం మణుగూరు ఏరియాలోను జనరల్ మేనేజర్ కార్యాలయంలో, అన్నీ గనులు, డిపార్ట్ మెంట్ల యందు సింగరేణి ఉద్యోగులటు మరియు పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో క్రీడా ఉద్యోగులటు మరియు పివి కాలనీ, సింగరేణి సేవ భవన్ లో సింగరేణి సేవ సమితి సభ్యులటు, సింగరేణి హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులతో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభించ బడినవి.

ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిఎం కార్యాలయ ప్రాంగణంలో జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలకు ముఖ్య అతిదిగా విచ్చేసిన ఏరియా ఇంచార్జ జనరల్ మేనేజర్ శ్రీ టి లక్ష్మీపతి గౌడ్ ప్రసంగిస్తూ.. అవినీతి అనేది క్యాన్సర్ కంటే భయంకరమైనది. అవినీతి అనేది వ్యక్తిత్వాలనే కాకుండా సంస్థల్ని కూడా నిర్వీర్యం చేస్తుంది. కాబట్టి అవినీతి ఎక్కడున్న దాన్ని మొగ్గలోనే తుంచివేయలి. మన సంస్థలో అవినీతి నిర్మూలన, పారదర్శకత యొక్క ఆవశ్యకతపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో మన గౌరవ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ నాయక్, ఇచ్చిన ఆదేశం మేరకు ప్రతి ఏటా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించ బడుచున్నవి. మనకు యాజమాన్యం ఎంతో మెరుగైన జీతభత్యాలు, సకల సౌకర్యాలు కల్పిస్తుంది. అవినీతి అనే ఆలోచన మనసులో రాకుండా ఎక్కడ అవినీతి జరిగినా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లటం తమ వంతు నైతిక భాధ్యతగా భావించాలి. రిక్రూట్మెంట్, కొనుగోళ్ళు, బొగ్గు రవాణా, కాంట్రాక్టులు, సంస్థాగత కార్యకలాపాల నిర్వహణలో ఏరియా ఉద్యోగులు, అధికారులు అవినీతిరహిత మణుగూరు ఏరియా కొరకు మనసా వాచా కర్మణా కృషి చేస్తూ ప్రతి ఒక్కరూ అవినీతి రహిత సింగరేణి కై పాటుపడాలి. మన సంస్థకు ఎంతగా యాంత్రిక శక్తి, శ్రమ శక్తి సామర్థ్యము ఉన్నపటికి, అవినీతి వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. కావున, మనమందరం యంత్ర శక్తిని, శ్రమ శక్తిని పూర్తి స్థాయిలో వినియోగించి నిజాయితీ నిబద్ధతతో ప్రతి రోజు పని గంటలను పూర్తి స్థాయిలో సద్వినియోగ పర్చుకుంటూ వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం ద్వారా సంస్థ పురోభివృద్ధికి పునరంకితం కావాలి అన్నారు.

ఈ సందర్భంగా ఏరియాలో జరిగిన ఆయా కార్యక్రమాల లో అందరి చేత పౌరుల సమగ్రత ప్రతిజ్ఞ చేయించడము జరిగింది. ఈ సందర్భంగా విజిలెన్స్ వారోత్సవాల పై మరింతగా అవగాహన కలిగించేందుకు గాను సింగరేణి ఉద్యోగులకు, సింగరేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మరియు సేవ సభ్యులకు ‘సమగ్రత సంస్కృతి దేశ పురోభివృద్ధి” అనే అంశంపై వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించనున్నాము అని ఏరియా అధికార ప్రతినిధి %డ% డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్ శ్రీనివాస్, ఎస్ఓటు జిఎం డి శ్యామ్ సుందర్, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, డిజిఎం(ఐఈ) కే వెంకట్ రావు , డిజిఎం (పర్చేస్) శ్రీనివాస మూర్తి , డిజిఎం (ఫీనాన్స్) అనురాధ , ఏరియా సర్వే అధికారి శైలేంద్ర కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి కి శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ , వి రామేశ్వర రావు, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ రాంగోపాల్ , ఐఎన్టిటియూసి వైస్ ప్రెసిడెంట్ శ్రీ వి కృష్ణం రాజు , సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ ఐటి ప్రోగ్రామర్ సాయిల సురేశ్ , ఇతర అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది, సివ సెక్రటరీ షకీరా టీగమ్, ఇతర సేవ సభ్యులు, సింగరేణి హై స్కూల్ ఇంచార్జ్ హెచ్ఎం హసీనా , తదితరులు పాల్గొన్నారు

# అంబరాన్ని తాకిన మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు.

- బూర్గంపహాడ్ మండల కేంద్రంలో “మెగా రక్తదాన” శిబిరము
- “బట్టా విజయ్ గాంధీ” నేతృత్వంలో ఘనంగా నిర్వహణ.
- పాల్గొన్న రక్తదాతలు, పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు.
- ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ... ప్రజానాయకుడు”.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,**
రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం మరియు సమాచార శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి” జన్మదినం పురస్కరించుకొని బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల నందు రక్తదాన శిబిరము, కేక్ కటింగ్, రోగులకు పండ్లు –బ్రెడ్స్, తదితర సేవా కార్యక్రమాలను కాంగ్రెస్ శ్రేణుల సహకారం మరియు సమన్వయంతో ఘనంగా నిర్వహించడమైనది.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ ముక్కంటేశ్వర రావు బూర్గంపహాడ్ టౌన్ ప్రెసిడెంట్ మందా నాగరాజు బీసీ సంఘం నాయకులు దాసరి సాంబ చిప్పా రాజు భజన ప్రసాద్ కుమార్ మాజీ సర్పంచ్'లు తాటి వీరాంజనేయులు పాయం వెంకటేశ్వర్లు తాటి సత్యనారాయణ అరియం కృష్ణమూర్తి బొర్రా శివయ్య శనగా కిషోర్ మండలంలోని పలు గ్రామాల యువజన కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సి, నాయకులు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు తదితరలు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ చైన్ మెన్ పదోన్నతి కొరకై పరీక్ష నిర్వహించిన కొత్తగూడెం ఏరియా యాజమాన్యం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,**కొత్తగూడెం ఏరియాలో టైం రేటెడ్ ఖాళీలను భర్తీ చేయుటలో భాగంగా 02 అసిస్టెంట్ చైన్ మెన్ పదవున్నతి కొరకై సర్వే మజ్దూర్, కాట్. 2గా మూడు సంవత్సరాలు విధులు నిర్వహించిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి వచ్చిన ఎనిమిది మంది ఉద్యోగులకు అసిస్టెంట్ చైన్ మెన్ ప్రాక్టికల్ టెస్ట్ ను కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జి.వి.కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎంతో పాటు డీజిఎం (సర్వే) ఎస్.సదానందం, డీజిఎం(పర్సనల్) బి శివ కేశవరావు, ఆఫీస్ సిబ్బంది డి.కిషోర్ కుమార్, జూనియర్ అసిస్టెంట్, ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# చింతనిప్పు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో 500మందికి అన్నదానం




**సికె న్యూస్ ప్రతినిధి, ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్మార్ట్ కిడ్జ్ స్కూల్ అధినేత చింతనిప్పు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని అన్న క్యాంటీన్ ద్వారా సుమారు 500మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన పుట్టిన రోజున సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

# పిపిసి ధర్మసాగర్ ధాన్యము కొనుగోలు కేంద్రాముును సందర్శించిన హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య.



**అక్టోబర్ 28 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ లో ధాన్యం కొనుగోలు మౌలిక సదుపాయలు రైతులకు ఏర్పాట్లను , త్రాగు నీరు, ప్యాడి క్లీనర్, కరెంట్, రెండు సన్నాలకు , 1010 లకు సెంటర్ వేరుగా చేయాలన్నారు, టోల్ ఫ్రీ ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మిలర్ల తో మాట్లాడుతామన్నారు, ఎఫ్ ఎ క్యూ ధాన్యాన్ని మాత్రమే మిల్లులకి పంపించాలన్నారు, ఈ కార్యక్రమం లో ధర్మసాగర్ పిఎసిఎస్ సెక్రటరీ రాజిరెడ్డి , ధర్మసాగర్ ఎమ్మార్వో, ఎంపీడీఓ , ఆర్ ఐ , ఏవో రాజేష్ , ఏఈవో దివ్య ఆఫీస్ సిబ్బంది, ఆవుల కుమారస్వామి, కలకోటి మురళీకృష్ణ, పిపిసి ధర్మసాగర్ ఇంచార్జిలు బొడ్డు ప్రభుదేవ్, వంశీ , హమలీలు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ డీఎస్సీ నిర్వాహించాలి.

**- ఆదివాసి విద్యార్థి జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 28,** భద్రాచలం ఐటీడీఏ కేంద్రంగా ఆదివాసి విద్యార్థి జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్ ఇరప ప్రకాష్ దోర మాట్లాడుతూ ఐ.టి.డీ.ఎ ల ( భద్రాచలం, ఏటూరునాగారం, ఉట్నూర్, మన్ననూర్ ) పరిధిలోని ఏజెన్సీ డీఎస్సీ తక్షణమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాహించాలని కరపత్రం విడుదల చేయడం జరిగింది. డిసెంబర్ 9న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నాను ఆదివాసీ నిరుద్యోగులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో ఐ. టి. డి. ఎ పరిధిలో ఏజెన్సీ డీఎస్సీ ఉండేది, ప్రస్తుతం జనరల్ డిఎస్సి వల్ల ఆదివాసులు తీవ్రమైన నష్టం జరుగుతుంది. ఐదో షెడ్యూల్ ఏరియా ఆదివాసి చట్టాలని పరిగణలో తీసుకొని ఆదివాసి నిరుద్యోగ అభ్యర్థుల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని, ఆదివాసుల అవిద్య, అమాయకత్వం, జీవన విధానాన్ని, పరిగణలోకి తీసుకొని ఆదివాసి నిరుద్యోగ అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి రాష్ట్ర కన్వీనర్ ఇరప. ప్రకాష్ దొర, ఆదివాసుల సర్పంచ్ ల సంఘం కన్వీనర్ పడిగ ప్రశాంత్ దొర, భద్రాచలం ఆదివాసి సమితి అధ్యాక్షులు పూనెం. కృష్ణ దొర, ముఖ్య సలహాదారులు పూనెం. వీరభద్రం దొర, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి లో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

- కోదండ రామాలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమం
- కేక్ కటింగ్ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు.








**సీ కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 28,**తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిననీ పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ ఆధ్వర్యంలో స్థానిక టేకులపల్లి కోదండ రామాలయం లొ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి,కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కేక్ కటింగ్ చేసి మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కోరం సురేందర్ మాట్లాడుతూ ప్రజల మనిషి,ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు మన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భద్రాచల సీతారామచంద్ర స్వామి వారి దివ్య ఆశీస్సులు శ్రీనివాసరెడ్డికి వారి కుటుంబానికి తోడు ఉండి ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాం అనీ అన్నారు

ఈ కార్యక్రమం లో టేకులపల్లి మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, ఇస్లావత్ రెడ్యానాయక్, ఈది గణేష్, గడ్డం మధు రెడ్డి, బోడ మంగీలాల్ నాయక్, బోడ సరిత, బండ్ల రజిని శ్రీనివాస్, పూర్ణ భద్రు, రవి, సర్దార్, పోషాలు, సంజయ్, శివ, బన్సీలాల్, హన్మంతు, శ్రీనివాస్, సాయి, సేవ్య, అశోక్, లక్కినేని శ్యామ్, గుడిపూడి కృష్ణయ్య, సురేందర్,శంకర్,చంద్రకళరవీందర్,బాబు,సుధాకర్,లక్ష్మయ్య,వెంకన్న, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# రైతులను మోసం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదు.

- రుణమాఫీ, రైతు భరోసా విషయంలో స్పష్టత ఇవ్వండి.
- సాగుదారుల కు భూములపై హక్కులు కల్పించాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,** కొత్తగూడెం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయగా తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం, అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. రైతాంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐకే ఎస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బటాయించి ధర్నా నిర్వహించిన అనంతరం డిమాండ్ల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాదికావస్తున్న మాఫీకి పూనుకోలేదని, కంటి తుడుపుగా లక్ష లోపు రుణాలను అనేక నిబంధనలు విధించి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఖరీఫ్, రబీ సీజన్ల కు సంబందించిన రైతు భరోసా జమ చేయకుండా కాలాయాపన చేస్తూ పరోక్షంగా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందన్నారు. తక్షణమే రైతు భరోసా జమ చేయకుంటే పెద్దఎత్తున ఆందోళను చేపడతామని హెచ్చరించారు. ధరణి పోర్టల పై అనేక ఆరోపణలు చేసి రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అందుకు తగిన విధంగా కొత్త రెవిన్యూ చట్టం తీసుకురావడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంతో సాగుదారులు అన్యాయానికి గురవుతున్నారన్నారు. పెండింగులో ఉన్న భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు పట్టాలు, అంబా సత్రం భూములు సాగుచేసుకుంటున్న పేద రిగ్గులకు పట్టాలు జారీ చేయడంతోపాటు రుణాలు రద్దు చేసి కొత్తరుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహార విధాలా చేయాలనీ, కల్తీ విత్తనాలు విక్రయించిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు. సంఘం నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, కొమరి హన్మంతరావు, గుగులోత్ రాంచందర్, నరజాతి రమేష్, యాస రోశయ్య, ఇమ్మానియల్, ఏ సీతారామి రెడ్డి, బండి నాగేశ్వర్ రావు, ఇట్టి వెంకట్రావు, శనిగరపు శ్రీను, గిరి ఇరుకులపాటి సుధాకర్, విజయ్ మోహన్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన తల్లాడ కాంగ్రెస్ నేతలు..

**మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురామిరెడ్డికి ఘన సన్మానం..**



**తల్లాడ, అక్టోబర్ 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని తల్లాడ మండల కాంగ్రెస్ నేతలు శనివారం హైదరాబాదులోని సెక్రెటరీయట్ లో మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిశారు. పొంగులేటి జన్మదినం సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి వారు స్వీట్లు తినిపించారు. అనంతరం మంత్రి పొంగులేటితో పాటు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాంరెడ్డిని శాలువాలు పూలదండలతో సన్మానించి సత్కరించారు. పొంగులేటి వారిని పేరుపేరునా పలకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర సర్పంచుల పోరం ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నేతలు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, దుండేటి కేశవరెడ్డి, బానోతు నరసింహారావు, తదితరులు ఉన్నారు.

# ఏ ఆపద వచ్చినా అండగా ఉండే నాయకుడు పొంగులేటి..

- తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకటేశ్వర్లు, నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు..
- తల్లాడలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు, మహా అన్నదాన కార్యక్రమం..



**తల్లాడ, అక్టోబర్ 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** రాష్ట్రంలో ప్రజలకు, కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానని, అండగా ఉండి అభయమిచ్చే నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నారపోగు వెంకటేశ్వర్లు, తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేకును వారు కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపురం లాంటి కుగ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి, ప్రజల ఆదరాభిమానాలతో రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించటం గర్వకారణమన్నారు. ప్రజలకు ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటూ వారి అవసరాలు తీర్చే నాయకులు దాతృత్వం గల నేత అని కొనియాడారు. గతంలో ప్రభుత్వాలు ఆయనను అనేక ఇబ్బందులు పెట్టినప్పటికీ వాటన్నిటిని తట్టుకొని ప్రత్యర్థుల గుండెల్లో సింహ స్వప్నంలా ఎదిగారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించి, రాష్ట్ర శ్రేయస్ కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. అనంతరం 2000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రి నరసింహారావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, దిరిశాల నరసింహారావు, గణేశుల రవి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, గొడుగునూరి లక్ష్మారెడ్డి, తుమ్మలపల్లి రమేష్, తూము వెంకటనారాయణ, పొట్టేటి జనార్దన్ రెడ్డి, మూకర ప్రసాదు, తడికిమల్ల వెంకటేశ్వర్లు, బానోతు నరసింహారావు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బానోతు బాలును పరామర్శించిన



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య మంజు నాయక్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 28:** మఠంపల్లి మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ బానోతు బాబు వారి తండ్రి బానోతు బాలు అనారోగ్యంతో బాధపడుతుండడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజు నాయక్ వారిని పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ నవీన్ నాయక్ రామచంద్రపురం తండా మాజీ సర్పంచ్ మాలతో భీముడు నాయక్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాబు నాయక్ తులసి రామ్ నాయక్ భాస్కర్ నాయక్ వెంకటేశ్వర నాయక్ బానోతు బాబు బోడక బానోతు మోతిలాల్ నాగు నాయ క్ సపోర్ట్ సుమన్ నాయక్ రవినాయక్ భోజ్య నాయక్ రాముడు నాయక్ ధోని మూడు నాగేశ్వరరావు బాదావత్ రవి మొదలైన వారు పాల్గొని పరామర్శించడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

- పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ బానోతు బాబు నాయక్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 28** సూర్యపేట జిల్లా మట్టంపల్లి మండలం కామాక్షి కుంట తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరవత్ గోవింద్ వారి తమ్ముడు ధరావత్ సుమన్ కొవిద వివాహా ఏడుకల్లో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బానోతు బాబు నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో, యాతవాకిళ్ళ మాజీ సర్పంచ్ బూడిగా కాశయ్య ,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల వెంకన్న , మట్టపల్లి ప్రవీణ్ మోహాలాలి , గోపి తదితరులు పాల్గొన్నారు,

# యువతకు విద్యతో పాటు క్రీడారంగం ప్రాముఖ్యం

- వాలీబాల్ మెదక్ జిల్లా అధ్యక్షులు
- అయిత పరంజ్యోతి






**అక్టోబర్ 28 (సి.కె న్యూస్)** చేగుంట : చేగుంట మండల కేంద్రంలో జరిగిన రెండు రోజుల సిసిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన ప్రముఖ సంఘ సేవ కర్త అయిత పరంజ్యోతి స్పాన్సర్

మరియు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి,

ఈ టోర్నమెంట్లో మొత్తం పది టీంలు పాల్గొన్నాయి,ఇందులో రెండు టీములు ఫైనల్ కు చేరుకోగా అందులో మొదటి బహుమతి టీమ్ రైజర్ క్రికెట్

టీమ్ వడియారం టీమ్ గెలుపొందగా

రెండో బహుమతి టీమ్ డిష్ రాజు, టీమ్ గెలుపొందింది మొదటి బహుమతి టీమ్ కు 30 వేల రూపాయలు

రెండవ బహుమతి టీమ్ కు 20,000 వెలు. కన్సోలేషన్ బహుమతి టీమ్ కు 5000 రూపాయలు నగదుని అయిత పరంజ్యోతి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, మరియు పరంజ్యోతి, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు చెందిన క్రీడాకారులను ప్రోత్సహించినట్లయితే మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయికి జాతీయ స్థాయికి వెళ్లే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా విద్యతో పాటు క్రీడారంగం కూడా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి అన్నారు, క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి జట్టుకి శుభాకాంక్షలు తెలియజేస్తూ మరిన్ని పథకాలు మన మండలానికి తీసుకురావాలని వారు కోరారు,

# అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించోద్దని ధర్నా.

**సీకే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 28.**
100 కోట్లకు ప్రజల ప్రాణాలను అదాని సిమెంట్ ఫ్యాక్టరీ తాకట్టు పెట్టిన ప్రభుత్వం

అఖిలపక్షం

రామన్నపేట, అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించొద్దని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రామన్నపేట సుభాష్ సెంటర్లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొల్ల మోదీరాందేవ్,ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్, బీజేవైఎం నాయకులు అక్కినపల్లి సైదులు,బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్, మాదం లింగస్వామి, డీఎస్పీ మండల అధ్యక్షుడు అశోక్,నకిరేకంటి నరేందర్ బర్ల దిలీప్,మేడి మల్లేష్ పాల్గొన్నారులి

నాయకులు మాట్లాడుతూ రామన్నపేటలో సిమెంట్ కు సంబంధించిన ఎలాంటి ముడిసరుకు దొరకదు అయినా ఇక్కడ పరిశ్రమ నిర్మించాల్సినటువంటి అవసరం ఏముంది రామన్నపేటతో పాటు చుట్టూ మండలాలు గ్రామాల ప్రజలతో చెలగాటలాడుతుంది ఈ ప్రభుత్వం, అదాని 100 కోట్లు స్కిల్ డెవలప్మెంట్ కు ఇవ్వగానే సిమెంట్ ఫ్యాక్టరీకి సానుకూలంగా మారింది ఈ ప్రభుత్వం, మూడు పంటలు పండే ఈ ప్రాంతాన్ని నాశనం చేయాలని ఒక కుట్రలో భాగమే ఈ సిమెంట్ ఫ్యాక్టరీ, ఈ ప్రజలను అనారోగ్యాన్ని గురి చేయాలనే సిమెంట్ ఫ్యాక్టరీని తీసుకొస్తుంది ఆదాని కంపెనీ, కమిషన్ల కక్కుర్తిబడి ప్రజల అస్తిత్వాన్ని తాకట్టు పెట్టింది ఆదాని కంపెనీకి ప్రభుత్వం, కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా అభిప్రాయంలో 100% మంది అదానీ అంబుజా సిమెంట్



ఫ్యాక్టరీని వ్యతిరేకించిన ప్రభుత్వానికి బుద్ధి రాలేదు, ప్రజా వ్యవస్థ లేని కాడ పంటలు పండని కాడ ఈ పరిశ్రమలు నిర్మించాలి అలాంటి పర్యావరణ నిర్బంధను తుంగలోకి తొక్కి బలవంతంగా రామన్నపేట ప్రజల మీద సిమెంట్ పరిశ్రమను పెట్టాలని చూస్తున్నారు ప్రభుత్వ నాయకులు పరిశ్రమ వల్ల రెండు లక్షల మంది అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి దాపురించింది గనుక వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని రామన్నపేటలో ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దుచేసి ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేయాలన్నారు లేకుంటే ఎమ్మెల్యే ఎంపీ మంత్రుల ఇల్లు ముట్టడించి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొల్ల మోదీరాందేవ్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్,

బీజేవైఎం నాయకులు అక్కినపల్లి సైదులు,బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్, మాదం లింగస్వామి, డీఎస్పీ మండల అధ్యక్షుడు అశోక్,నకిరేకంటి నరేందర్ బర్ల దిలీప్, మేడి మల్లేష్, మహేష్, మంజుల, రమాదేవి ఉదయ్ శ్రీ, విష్ణు తదితరులు పాల్గొన్నారు

## శబరి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి..





**తల్లాడ, అక్టోబర్ 28 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ పట్టణంలోని శివాలయంకు వెళ్ళే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన శబరీ వాటర్ ప్లాంట్ ను సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రారంభించారు. నిర్వాహకులు బచ్చుపల్లి రవిశంకర్ ప్లాంటును నూతనంగా నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరుని అందించి ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను రవిశంకర్, సరిత దంపతులు శాలువాలు పూలమాలలతో సన్మానించి, సత్కరించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైరా మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, కటికి కిరణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ తాళ్ళ జోసెఫ్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటలో కారును బైక్ ను ఢీ కొట్టిన డీసీఎం

**అక్టోబర్ 28 (సి కే న్యూస్)** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ప్రమాదం స్థానికుల ప్రకారం అత్తి వేగంగా అజాగ్రత్తగా డిసిఎం నడుపుతున్న డ్రైవర్ కారును బైక్ పై ఉన్న వ్యక్తిని ఢీకొట్టడంతో ముగ్గరికి త్రీవ గాయాలు కాగా ఉటా ఉటిన ఆసుపత్రికి తరలించడం జరిగింది డ్రైవర్ నిర్లక్ష్యంతో ప్రమాదం జరిగినట్టు అక్కడ ఉన్న స్థానికులు తెలుపుతునారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 28,**సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు సరిపడా వ్యాక్సిన్ నిల్వలు ఉన్నాయా లేవా అడిగి తెలుసుకున్నారు వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించి వివిఎం తనిఖీ చేశారు మండలంలో నమోదవుతున్న జ్వర పీడితుల వివరాలు అడిగి తెలుసుకొని ఇబ్బంది ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని గర్భిణీల నమోదు చాలా తక్కువగా ఉందని దీనిని మెరుగుపరచుకోవాలని అలాగే క్షేత్రస్థాయిలోని సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సూచించారు ఈ సందర్భంగా ఆస్పత్రిలోని సిబ్బంది కొరతను డిఐఓ కి దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించవలసిందిగా వైద్యాధికారి డాక్టర్ దినేష్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ విజయ శ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ ,ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జ విజయ ,కౌసల్య సింగ్, ధర్మపురి రవికుమార్ ,నాగలక్ష్మి ,కిరణ్ కుమారి, హారిక ,ల్యాబ్ టెక్నీషియన్ రాజు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ గోళ్ల.భూపతిరావు కు సర్దార్ వల్లభాయ్ పటేల్ పురస్కారం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), అక్టోబర్ 28,**హైదరాబాద్ నగరం లోని కళా సంగీత నాట్య వేదిక త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి నందు స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు భారత ప్రధమ హెూం మంత్రి ఉప ప్రధాని, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 149 వ జయంతి సందర్భంగా సింధు ఆర్ట్స్ అకాడమీ హెూప్ సేవా సంస్థ హైదరాబాదు వారి ఆద్వర్యంలో జరిగిన కార్రయమం లో ప్రముఖ పర్యావరణ ప్రేమికులు హరితోత్సవ రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత లయన్ డాక్టరు గోళ్ల భూపతి రావు కు వారు చేసిన సేవలు గ్రీన్ భద్రాద్రి లయన్స్ క్లబ్ మరియు ఇతర సేవా కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని డా.గోళ్ల భూపతి రావు కు సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారం 2024 ను ప్రముఖుల సమక్షంలో అధ్యక్షుడు, ధైద వెంకన్న, సుజాత, డా. శాంత భాయి, డా. రేవతి, గౌరవ అధ్యక్షుడు ఖాన్ ల ద్వారా ప్రదానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా గోళ్ల భూపతి రావు మాట్లాడుతు భవిష్యతు లో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి అందరి సహకారం సలహాలు తీసుకుని ముందుకు వెళతామని మరియు మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి.

గుర్తింపు కార్డు ఇవ్వాలి.

మలిదశ ఉద్యమకారులు సంఘీశెట్టి క్రిస్టఫర్.



**సికే.న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 28.**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారులకు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు. సంగిశెట్టి క్రిస్టఫర్.. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు
జార?ండ్ రాష్ట్రంలో అమలు చేసినట్లుగానే మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల లక్ష్యం సంక్షేమ బోర్డే అని వారన్నారు ఉద్యమకారులు ఎన్ని సంఘాలు ఉన్నా అందరి లక్ష్యం ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరం కోసమే అని వారు అన్నారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యమకారుల బంధువుగా మారాలని వారన్నారు ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు నష్టపోయి రోడ్డున పడ్డారని అనేకమంది చనిపోయారని మరికొంతమంది నష్టపోక ముందే వెంటనే ఉద్యమకాలకు ఇచ్చిన 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు జేరుపోతుల కరుణాకర్. ఈతప మల్లేశం. ఎదురుగట్ల రాములు. గంగ దారి సత్తయ్య. పబ్బు లక్ష్మయ్య. మంటి లింగయ్య. మంటి శంకర్. జోగు యాదయ్య. బోయ మహేష్. రుద్రవరం గణేష్. తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి జన్మదిన సందర్బంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ రక్త దాన శిబిరం

- మంత్రి అభిమాని సుమన్ ఆధ్వర్యం లో పాత శివాలయం లో ప్రత్యేక పూజలు





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 28,**
తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ ,గృహ నిర్మాణ సమాచర శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా ఇల్లందు లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమాని సుమన్ ఆధ్వర్యం లో పాత శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇల్లందు గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పాలు పండ్లు బ్రీడ్ ల పంపిణీ చేశారు. అయిత వారి ఫంక్షన్ హల్ లొ రక్తదాన శిబిరం మరియు వైద్య శిబిరం నిర్వించి మంత్రి పుట్టిన రోజుకు డా.ఆదేర్ల రవి హాజరయి మాట్లాడుతూ గొప్ప మనసున్న మహా నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకను జరుపుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు పెదల పట్ల తనకున్న ఆప్యాయత అనురాగం పట్టుదల ప్రజలే ప్రాణంగా జీవిస్తున్న మహా నాయకుడికి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని కోరారు ఈ కార్యక్రమం లో పొంగులేటి అభిమానులు దీపక్, సుమన్, దిలీప్,సతీష్,శ్రీకాంత్,నాని,నవీన్,వినయ్ నాయుడు, సాగర్ తదితరులు పాల్గొన్నారు

## సిసిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ లో విన్నర్ టీమ్ వడియారం రన్నర్ టీమ్ చేగుంట

- బహుమతుల స్పాన్సర్
- అయిత పరంజ్యోతి

**అక్టోబర్ 28 (సి.కె న్యూస్)** చేగుంట : చేగుంట మండల కేంద్రంలో జరిగిన రెండు రోజుల సిసిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన ప్రముఖ సంఘ సేవ కర్త అయిత పరంజ్యోతి స్పాన్సర్
మరియు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి,
ఈ టోర్నమెంట్లో మొత్తం పది టీంలు పాల్గొన్నాయి,ఇందులో రెండు టీములు ఫైనల్ కు చేరుకోగా అందులో మొదటి బహుమతి టీమ్ రైజర్ క్రికెట్
టీమ్ వడియారం టీమ్ గెలుపొందగా
రెండో బహుమతి టీమ్ డిష్ రాజు, టీమ్ గెలుపొందింది
మొదటి బహుమతి టీమ్ కు 30 వేల రూపాయలు
రెండవ బహుమతి టీమ్ కు 20,000 వెలు. కన్సోలేషన్ బహుమతి టీమ్ కు 5000 రూపాయలు నగదుని అయిత పరంజ్యోతి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, మరియు పరంజ్యోతి, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు చెందిన క్రీడాకారులను ప్రోత్సహించినట్లయితే మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయికి జాతీయ స్థాయికి వెళ్లే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా విద్యతో పాటు క్రీడారంగం కూడా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి అన్నారు, క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి జట్టుకి శుభాకాంక్షలు తెలియజేస్తూ మరిన్ని పథకాలు మన మండలానికి తీసుకురావాలని వారు కోరారు,







## లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య కళ్యాణం



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 28:** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు సోమవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.

# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!





**- ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు**
**- బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా**
**- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ**
**- కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం**
**- ముగింపు రోజు విజేతలకు పొంగులేటి చేతుల మీదుగా బహుమతుల పంపిణీ**

**సికె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం** : వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ప్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతి పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

**- ఖమ్మం, కూసునుంచి క్యాంపు కార్యాలయాల్లో....**

మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మద్దినేని బేబి స్వర్ణకుమారి, బాణోతు విజయబాయి, గుమ్మా రోశయ్య, హరినాథబాబు, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, కొప్పుల అశోక్, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, పంతులు నాయక్, భీమనాథుల అశోక్ రెడ్డి, లింగాల రవికుమార్, గురుప్రసాద్, మియాభాయ్, కిలారు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, కానుగుల రాధాకృష్ణ, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సహా వందలాది మంది పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జెండా ఊపి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు.

**- ఖమ్మం, పాలేరు నియోజకర్గాల్లో....**

ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. రామన్నపేటలో బండి మనోజ్ ఆధ్వర్యంలో బొమ్మస్వామి గుడి వద్ద రక్తదాన శిబిరాన్ని, దానవాయిగూడెంలో చల్లా కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం కైకొండాయిగూడెంలో నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, రాజీవ్ గృహకల్పలో రూరల్ మండల కమిటీ, పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బోనకల్, ముదిగొండ మండలాల్లోనూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాల పంపిణీ, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల ముగింపు రోజున విజేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

# అర్ధరాత్రి నుంచే షురూ...!

**● అట్టహాసంగా ప్రారంభమైన పొంగులేటి జన్మదినోత్సవ వేడుకలు**
**● క్యాంపు కార్యాలయంలో పటాసులు కాల్చి సంబురాలు**

**సికె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం** : జనం యావత్తు మెచ్చిన నాయకుడు.... మకుటం లేని మహారాజు పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు ఆదివారం అర్ధరాత్రి నుంచే షురూ అయ్యాయి. హ్యాపీ బర్త్ డే శీనన్న అని పురవీధులు ఉలిక్కిపడేలా గట్టిగా కేకలు వేస్తూ ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో పటాసులు కాల్చి సంబురాలను అట్టహాసంగా ప్రారంభించారు. వివిధ మండలాలకు చెందిన నాయకులు వేడుకల్లో పాల్గొని కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిండు నూరేళు ఆయురారోగ్యాలతో శీనన్న వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, గుమ్మా రోశయ్య, కానుగుల రాధాకృష్ణ, చల్లా రామకృష్ణ రెడ్డి, మొగిలిచర్ల సైదులు, మందడపు నాగేశ్వరరావు, దుర్గా, ఆటో ప్రసాద్ , ఉపేందర్ , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# లక్షలు వెచ్చించి.. లక్షణంగా వదిలేసి






**● పల్లె ప్రజలకు అందని సురక్షిత నీరు**
**● నాగమాంబాపురంలో నిరుపయోగంగా వాటర్ ప్లాంట్**

**నెల్లూరు, బుచ్చిరెడ్డిపాళెం సికె న్యూస్ ప్రతినిధి:** మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలన్న లక్ష్యంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన వాటర్‌ప్లాంట్లు నిరుపయోగంగా మారాయి. మండలంలోని నాగమాంబాపురం తదితర గ్రామాల్లో 2017లో అప్పటి టీడీపీ హయాంలో సుమారు రూ.5 లక్షలతో ఆర్వో వాటర్ ప్లాంటులను ఏర్పాటు చేశారు. నాటి నుంచి కొంత కాలం వాడుకలో ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్లు కాలక్రమేణా నిరుపయోగంగా మారాయి. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధిజలం కరువైంది.. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చొరవ తీసుకుని తిరిగి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని ఆయా ప్రాంత వాసులు కోరుతున్నారు. గత కొంత కాలంగా ఆ శుద్ధిజల కేంద్రాలు నిరుపయోగంగా మారడంతో వాటిలో ఉన్న విలువైన యంత్రాలు శిథిలావస్థకు చేరాయి. ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న తాగునీటి బోర్లు, మినీ వాటర్ స్కీం పథకాలు సక్రమంగా పనిచేయకపోవడం, తరచూ మరమ్మతులకు గురవుతుండటంతో ఆయా గ్రామాల ప్రజలు తాగునీటి కోసం మొన్నటి వరకు అవస్థలు పడ్డారు..ఇటీవల నాగమాంబాపురం పంచాయతీ నిధులతో ఓ మోటారు ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం చాలా వరకు వాటర్ ప్లాంట్ నీళ్లకు అలవాటు పడ్డారు..ఈ ప్లాంటుకు ఆనుకునే సచివాలయం, హెల్త్ క్లినిక్ ఉంది..అంతేకాక చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి... అధికార యంత్రాంగం, పంచాయతీ పాలకులు స్పందించి ఆర్వో వాటర్ ప్లాంట్లకు మరమ్మతులు చేపట్టి పల్లె ప్రజలకు శుద్ధి జలాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

**అధికారులు చొరవ చూపాలి**

గ్రామీణ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలని ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్‌ప్లాంట్ల పునరుద్ధరణకు అధికారులతోపాటు, పాలకులు చొరవ చూపాలి. ప్రస్తుతం పుష్కలంగా నీరున్నందున అధికార యంత్రాంగం శుద్ధి జల కేంద్రాలను వినియోగంలోకి తీసుకు వచ్చి ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలి.

# శ్రీకాళహస్తిలో “సంప్రదాయ” దోపిడీ...

● బలవంతంగా పంచలు అమ్మకం...
● రూ .500కు అంటగడుతున్న వ్యాపారులు....
● ధోరణి మార్చుకోని ఆలయ అధికారులు..







**శ్రీకాళహస్తి, సికె న్యూస్ ప్రతినిధి:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారుల అర్ధరాత్రి నిర్ణయాలు వ్యాపారులకు వరంగా మారాయి. సాధ్య సాధ్యాలను పరిశీలించకుండా అనుకున్నదే తడవుగా దేవస్థానం అధికారులు నిర్ణయాలు అమలు చేస్తున్నారు. దీని వల్ల వ్యాపారులు వ్యాపారులు లాభ పడుతున్నారు. భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దోపిడీకి గురవుతున్నారు. రాహు కేతు పూజల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తుల్లో రావాలని దేవస్థానం అధికారులు నిబంధన పెట్టారు. ఇది శ్రీకాళహస్తి పట్టణంలోని కొందరు వ్యాపారులకు వరంగా మారి పోయింది. తెల్లవారు జామున బస్సుల్లో... రైళ్లలో.. వివిధ వాహనాల్లో ఆలయానికి వచ్చే భక్తులను కొందరు వ్యాపారులు రోడ్లపై అడ్డగించి నిలువు దోపిడీ చేస్తున్నారు. రాహు కేతు పూజ చేయించుకోవాలంటే తప్పనిసరిగా పురుషులు పంచలు ధరించాలని... పాంట్లు ధరించి వెళ్లకూడదని భయపెడుతున్నారు. అంతేగాకుండా పురుషుల ప్యాంట్లను తొలగించి బలవంతంగా పంచలను వాళ్లే కట్టేస్తున్నారు. కొందరు మహిళ వ్యాపారాలు కూడా ఈ పని చేస్తుండడంతో పురుష భక్తులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో పాటు రూ.200 విలువచేసే పంచను రూ.500 రూపాయలకు అంట గడుతున్నారు. పూజల నిబంధనలు తెలియక భక్తులు వ్యాపారులతో మోసపోతున్నారు. పట్టణంలోని తేరువీధిలో ఉన్న కొందరు వ్యాపారులు మూడు పువ్వులు ఆరు కాయలుగా లాభాల పంట పండించుకుంటున్నారు. భిక్షాల గాలి గోపురం, శివయ్య గోపురం ద్వారా వచ్చే భక్తులు దోపిడీకి గురవతున్నారు. స్వామి, అమ్మవార్ల అర్ధ మండపం దర్శనానికి, అభిషేకాలకు మాత్రమే సంప్రదాయ వస్త్రధారణ నిబంధన ఉంది.

దీనిని సక్రమంగా అమలు చేయలేని అధికారులు రాహుకేతు పూజ మండపాల్లో కూడా సంప్రదాయ వస్త్ర నిబంధన అమలు చేస్తున్నారు. దీనివల్ల ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అధికారులు, సిబ్బంది తీరు వల్ల మనస్థాపానికి గురవుతున్నారు. ఈ విధానం ఇలాగే కొనసాగితే రాహుకేతు పూజలు ఆగిపోయే ప్రమాదం ఉంది. అంతేగాకుండా ఆలయ ఆదాయం కూడా గణనీయంగా పడిపోయే ప్రమాదం కూడా పొంచి ఉంది. ఈ విషయంపై పత్రికల్లో.. టీవీల్లో వార్తలు వస్తున్నా స్థానిక కూటమి నాయకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పైగా దేవస్థానం అధికారుల నిర్ణయాలను సమర్థిస్తున్నారు. అధికారుల తీరు ఇలాగే ఉంటే రాహుకేతు క్షేత్రం పేరు గతం గతః కానుంది. అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల ఆదాయానికి గండి పడే ప్రమాదం ఏర్పడింది. ఉన్నతాధికారులు, ప్రభుత్వం జోక్యం చేసుకోకుంటే భక్తుల రాక తగ్గిపోయే పరిస్థితి ఎదురు కానుంది...

# టిడిపి సభ్యత్వంలో ఆర్యవైశ్యులు...



**శ్రీకాళహస్తి, సికె న్యూస్ ప్రతినిధి:**టిడిపి సభ్యత్వం తీసుకోవడానికి ఆర్యవైశ్యులు ఎక్కువ మంది ముందుకు వస్తున్నారని శ్రీకాళహస్తి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు గురప్ప శెట్టి తెలిపారు. సోమవార పట్టణంలోని నెహ్రూవీధిలో ఆయన సభ్యత నమోదు కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు పలువురు పార్టీలో చేరుతూ సభ్యత్వం తీసుకున్నారు. ఆర్యవైశ్యల ప్రతిస్పందన ఆనందంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎప్పుడూ లేని విధంగా టిడిపిలో చేరడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందని, ఎవరినీ ఇబ్బంది పెట్టబోరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రమేష్, మునికృష్ణ, వివేక్, ఢిల్లీ బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...